ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు అభినందనలు



ఎమ్మెల్యే కాలేరుకు అభినందనలు తెలియజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు దాత్రిక్ నాగేందర్ బాబ్జీ తదితరులు

కాచిగూడ: అంబర్‌పేట ఎమ్మెల్యేగా రెండో సారి ఎన్నికైన కాలేరు వెంకటేష్‌ను బుధవారం కాచిగూడ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నేతలు దాత్రిక్ నాగేందర్ బాబ్జీ అభినందించారు. ఈ సందర్భంగా తన గెలుపునకు కృషి చేసిన నేతలు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాంచందర్ రాజు, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, భరత్‌చంద్ర, బబ్లి సింగ్, శ్రీధర్ గౌడ్, ఆంటో, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

అంబర్‌పేట్: ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలేరు వెంకటేష్‌కు అంబర్‌పేట నియోజకవర్గం నాయీ బ్రహ్మణ సంఘం ప్రతినిధులు శుభకాంక్షలు తెలిపారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీకాంత్, వినయ్, గణేష్, రమేశ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కాలేరుకు శుభాకాంక్షలు తెలుపుతున్న శ్రీరాములు ముదిరాజ్, నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

కాచిగూడ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపికైన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేసింది. కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య అభినందనలు తెలియజేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టులకు రక్షణ కల్పించి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులపై ఉన్న అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక అవమానాలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

ముఠా జైసింహకు అభినందనలు



ముషీరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ముఠా గోపాల్ ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ముఠా గోపాల్ తనయుడు ముఠా జైసింహకు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి, రమేష్‌కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని జై సింహ నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఠా గోపాల్ విజయంలో జయసింహ కీలక పాత్ర పోషించారని, ఈ విజయం అతనిదేనని వారు కొనియాడారు.

అలరించిన 'మనసుపాడింది సన్నాయి పాట'

చిక్కడపల్లి: అర్చన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్‌రావు జయంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన 'మనసు పాడింది సన్నాయి పాట' సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. ప్రముఖ గాయకుడు, నిర్వాకులు అర్చన వెంకటేశ్వరావుతోపాటు సీహెచ్ లలిత, అనంతలక్ష్మి, శకుంతల, జ్యోతి, శారద, అచుత్య, కార్తికేయ, శ్యామ్, ఫణి, శేఖరుడు తదితరులు ఘంటసాల పాటలను ఆలపించారు. ఈ సందర్భంగా గాయనీగాయకులను రచయిత ఎస్వీరామారావు, యువకళావాహిని అధ్యక్షులు లంకలక్ష్మీనారాయణ, బ్యాక్ ఆఫ్ ఇండియా అధికారి రవికుమార్, కిన్నెర సంస్థ అధినేత మద్దాళి రఘురామ్, రవీందర్‌రెడ్డి అభినందించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



చిక్కడపల్లి: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో పోటీ పరీక్షల అభ్యర్థులు, పేద ప్రజలకు అన్నదానం చేశారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ డయాబెటిస్ చైర్మన్ డాక్టర్ జీకే రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు లక్ష్మయ్య, సంజీవని బ్లడ్ బ్యాంక్ ఎండీ దివాకర్, విజయకుమార్ పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ



కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు

కాచిగూడ: ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడలోని కర్ణాటక సాహిత్య మందిర్‌లో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్, కలర్ బెల్ట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు విఠల్ జోషి, నరసింహమూర్తి, కరాటే కోచ్ దామోదర్ నాయక్, ఇన్‌స్ట్రక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం

ఎమ్మెల్యే ముఠాగోపాల్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పద్మశాలి సంఘాల నేతలు

చిక్కడపల్లి: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమేగాక అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లో తెలంగాణ పాస్టర్స్ అండ్ అసోసియేషన్ నేతలు బ్రూస్లీ, లెమ్యూల్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు, మైనార్టీలు, బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ వెంటే ఉన్నారని వారి మద్దతుతోనే మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు డానియేల్, రాంచందర్‌రావు, మధు, వసంత్‌కుమార్, పాల్‌రాజు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

ముషీరాబాద్: రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ముషీరాబాద్ ప్రజలకు రుణపడి ఉంటానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం ముషీరాబాద్ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సాంబశివరావు ఆధ్వర్యంలో పలువురు నేతలు ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి తనను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఆదర్శ్ కాలనీలో 30 ఏళ్ల డ్రైనేజీ సమస్యను పరిష్కరించానన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.12 వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, వచ్చే ఐదేళ్లలో మరింత అభివృద్ధి పరిచి నియోజకవర్గాన్ని నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా నేత రజిని, ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షులు భిక్షపతియాదవ్, అజయ్‌ముదిరాజ్, డివిజన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, ముత్యం బాలరాజుగౌడ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు సదా, సంతోష్, కొండా సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాస్టర్లు బ్రూస్లీ, లెమ్యూల్

మొదటి సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేయాలి



మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

ముషీరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మొట్ట మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు డిప్యూటీ సీఎంతో పాటు కీలక మంత్రి పదవి కేటాయించాలని కోరారు. మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని మల్లికార్జున ఖర్గే ప్రకటించారని, అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మీసాల మల్లేష్, చిలకపర్తి గణేష్, హుస్సేన్, యాదగిరి, నాగారం చిన్నబాబు, కె.దాసిమోహన్, సలేంద్ర బాబురావు, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలోనే సంతృప్తి



కార్యక్రమంలో పాల్గొన్న రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కాచిగూడ ఏసీపీ శ్రీనివాస్

అంబర్‌పేట్: స్వచ్ఛంద సేవలలో ఎంతో సంతృప్తి ఉంటుందని రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం గోల్నాకలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కాచిగూడ ఏసీపీ శ్రీనివాస్‌తో కలిసి రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. ఏటా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త చందర్‌పాల్, అసోసియేషన్ ప్రతినిధులు కె.విజయ కుమార్, ఎస్ పాండురంగం, మధు పాల్గొన్నారు.

శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడిగా వెంకటేశం



శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి నూతన కార్యవర్గ సభ్యులు

కాచిగూడ: శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా కాసుల వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సలహాదారుగా కొండూరు వినోద్ కుమార్, షాబాద్ కరుణ వెంకటేశం, మించు ఆనంద్‌రావు, మార్గం విజయ్ కుమార్, అరికెల వంశీ, అద్దోజి చక్రపాణి, మాధవ్, మించు విష్ణువర్ధన్, గోపిశెట్టి నరేందర్, కాసుల విశాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న కర్మన్‌ఘాట్‌లోని ఏపీఆర్ గార్డెన్స్‌లో శ్రీ వీరభద్రస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఫలించిన కోదండరామ్ వ్యూహం

ఉస్మానియా యూనివర్సిటీ: మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రాకుండా తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరామ్ వ్యూహం ఫలించిందని ఆ పార్టీ యువజన సమితి రాష్ట అధ్యక్షులు, ఓయూ పరిశోధక విద్యార్థి సయ్యద్ సలీం పాషా పేర్కొన్నారు. మంగళవారం ఓయూ విద్యార్థులు కోదండరామ్‌ను ఆయన నివాసంలో పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సలీంపాషా మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ నియంతృత్వ పాలన అంతానికి ప్రొ.కోదండరామ్ అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. పోలీసు కేసులు, నిర్బంధాలను ఎదుర్కొని అవమానాలను భరించి అమరుల త్యాగాలు, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం జరిగిన ఆఖరి పోరాటంలో విజేతగా నిలిచారన్నారు. నిరుద్యోగులు, రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కొట్లాడిన ప్రొ.కోదండరామ్ బీఆర్‌ఎస్ ఓటమికి చివరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా కేసీఆర్‌ను గద్దె దించేందుకు త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు అరుణ్‌కుమార్, ఇంద్రానాయక్, మహేష్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌డ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను బలపరిచిన క్రైస్తవులు'

రాంగోపాల్‌పేట్: రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 90 శాతం క్రైస్తవులు, దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఆ పార్టీకి విజయాన్ని అందించారని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం జాతీయ కో ఆర్డినేటర్ గద్దపాటి విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ క్రైస్తవులపై దాడులకు తెగబడటం, తెలంగాణలో మత వైషమ్యాలు సృష్టించి గొడవలు చేయాలని యత్నించారని ఆరోపించారు. కానీ మత సామరస్యాన్ని ఆకాంక్షించే క్రైస్తవులు మాత్రం ఓటులో బీజేపీ బుద్ధి చెప్పారని తెలిపారు. పరిపాలనలో కేసీఆర్ కుటుంబం జోక్యం ఎక్కువ కావడం, ప్రగతి భవన్ సామాన్యుడికి అందనంత దూరంలో ఉండటం, కేసీఆర్ నియంతలా వ్యవహరించడంతో తెలంగాణ ప్రజలు ఆ పార్టీ పట్ల వ్యతిరేకత చూపారని పేర్కొన్నారు.అన్ని రకాల పదవులు కేసీఆర్ కుటుంబానికి మాత్రమే దక్కడంతో పాటు బీజేపీతో అంతర్గత ఒప్పందాలు చేసుకున్నారనే అనుమానాలు క్రైస్తవులకు బలపడటంతో ఆ పార్టీని ఓడించారని తెలిపారు.

నేడు అయోధ్య రామమందిర అక్షింతల పంపిణీ

కాచిగూడ: శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు కాచిగూడ, శ్రీశ్యాంబాబా మందిర్‌లో శ్రీరామ పూజిత అక్షింతల వితరణ ఉంటుందని భాగ్యనగర్ ప్రచారప్రముఖ్ భరత్ వంశీ మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, పీఠాధిపతులు, సాధుసంతుల చేతుల మీదుగా శ్రీ రామ అక్షింతలు అందజేయనున్నట్లు తెలిపారు.

కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

చిక్కడపల్లి: ఆర్టీసీక్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం ప్రాంగణంలోని శ్రీపార్వతీ క్షీరలింగేశ్వరస్వామి మందిరంలో కార్తీకమాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఏకవార రుద్రాభిషేకాలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ఆకాశ దీప పూజ, కార్తీక పురాణ ప్రవచనలు , భక్తుల దీపారాధన, ప్రదోశపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



దామోదర రాజనర్సింహ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నేతలు

ముషీరాబాద్: ఎమ్మెల్యేగా విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించనున్న మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ్మను మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఎన్.కేశవ్, అభిషేక్ రెడ్డి, గుర్రం శంకర్ తదితరులున్నారు.

నేడు అంబేడ్కర్ స్మారక ఉపన్యాసం

లిబర్టీ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 6న అంబేడ్కర్ స్మారక ఉపన్యాసం నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి గనుముల జ్ఞానేశ్వర్ తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ సమావేశ మందిరంలో 38వ స్మారక ఉపన్యాసం నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ విశ్వ వైతాళికుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అంశంపై డాక్టర్ ఘంటా చక్రపాణి ఉపన్యాసం చేస్తారన్నారు. 37 ఏళ్లుగా స్మారక ఉపన్యాస పరంపర కొనసాగుతుందన్నారు. మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, దళిత బహుజనులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీసీ కుల గణన చేపట్టాలి

లిబర్టీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ కుల గణనపై పార్లమెంటులో ప్రకటించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్రు కుమారస్వామి అన్నారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీలు ఎదుర్కొంటున్న సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. మంగళవారం దళ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే కుల గణనపై స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణనపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రక్రియను వేగవంతం చేసే పనిలో ఉన్నారన్నారు. అదే తరహాలోనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టాలని, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అన్నీ తానై...

- ముఠా గోపాల్ విజయంలో కీలక ప్రాత పోషించిన ముఠా జైసింహ
- నేతలు, కార్యకర్తలతో సమన్వయం
- వార్ రూం నుంచి నిరంతర పర్యవేక్షణ



ముఠా జైసింహ

ముషీరాబాద్: ముఠా జై సింహ.. ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు పరిచయం అక్కర్లేని పేరు. నిన్నమొన్నటి వరకు తండ్రి చాటు కొడుకుగా ఉన్న జైసింహ ఈ ఎన్నికల్లో తండ్రికి మించిన తనయుడని నిరూపించుకున్నాడు. ఎన్నికల సమరం ప్రారంభమైన నాటి నుంచి సుమారు ఆరు నెలలుగా అన్నీ తానై వ్యవహరించాడు. ఒంటి చేత్తో ఎన్నికలను, పార్టీ కేడర్‌ను నడిపించాడు. వయస్సు చిన్నదే అయినా ఎంతో అనుభవం ఉన్న నాయకుడిగా పూర్తి పరిపక్వత సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. 2018లో ఎన్నికల సమరం పతాక స్థాయిలో ఉన్న సమయంలో తండ్రి ముఠా గోపాల్ అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యాడు. అందరు ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్న తరుణంలో పార్టీ ప్రచార బాధ్యతలు చేపట్టిన జైసింహ కార్యకర్తలను ముందుండి నడిపించి తండ్రిని 38 వేల ఓట్ల మెజార్టీతో విజయతీరాలకు చేర్చారు. ఈ ఎన్నికల సమయంలోనూ దైవదర్శనం కోసం తిరుపతి వెళ్లి వస్తుండగా తిరుపతి ఎయిర్‌పోర్టులో ముఠా గోపాల్‌కు కాలుకు గాయం కావడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. అయినా ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన జైసింహ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ ప్రత్యర్థి పార్టీలకు సంకేతాలను పంపించాడు. ప్రత్యర్థి పార్టీల ఎత్తులను చిత్తు చేస్తూనే బీఆర్‌ఎస్ విజయానికి అస్త్రశస్త్రాలను సిద్ధం చేశాడు. సొంత పార్టీలోని అసమ్మతి నేతలను ఎదుర్కొంటూనే ప్రత్యర్థి పార్టీల విమర్శలను తిప్పికొట్టారు. ఇన్‌చార్జీలుగా వచ్చిన వారు పార్టీ పగ్గాలను తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించినా సున్నితంగా తిరస్కరించి అన్నీ తానై వ్యవహరించాడు. పలుమార్లు జైసింహ ఒంటెత్తు పోకడలకు పోతున్నారని, సీనియర్లను పట్టించుకోవడం లేదని అధిష్టానానికి ఫిర్యాదు చేసినా అధిష్టానానికి సరైన రీతిలో సమాధానాలు చెబుతూనే తన పని తాను చేసుకుపోయారు. బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, డివిజన్‌లకు ఇద్దరు చొప్పున ఎన్నికలకు ఇన్‌చార్జీలు, వారికి తోడుగా తన సొంత మనుషులతో కోఆర్డినేటర్లను నియమించి పటిష్టమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. పార్టీ సీనియర్లను ప్రచారానికి వాడుకుంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాడు. తన స్నేహితులతో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి సోషల్ మీడియా ప్రచారాన్ని హోరెత్తించాడు. ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలింగ్ స్లిప్‌ల పంపిణీ, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించేవాడు. రూ.18 లక్షల నగదు పోలీసులకు దొరికిన సంఘటనలో ముగ్గురు పోలీసు అధికారులు సస్పెండయ్యారు. అయినా తాను అజ్ఞాతంలో ఉంటూనే అక్కడి నుంచే పార్టీ కార్యక్రమాలను నిర్వహించాడు. ఎన్నికలకు ఒకరోజు ముందు రాత్రి ముఠా జైసింహను అరెస్టు చేశారనే తప్పుడు వార్తలు గుప్పుమనడంతో నాయకులు, కార్యకర్తలందరు ఆందోళనకు గురైనా తనను ఎవరూ అరెస్టు చేయలేదని కార్యకర్తలు అధైర్య పడవద్దని వీడియో సందేశాన్ని అందించి సమయ స్ఫూర్తిని చాటుకున్నాడు. అందరి విమర్శలను కాదని విజయం సాధించి ఈ ఎన్నికల్లో ముఠా జైసింహ పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా రూపాంతరం చెందాడు.

ఖోఖో పోటీల్లో సెయింట్ పాయిస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న సిస్టర్ మాణిక్యం

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్థాయి 7వ బ్లాక్ ఖో–ఖో ఛాంపియన్‌షిప్ జూనియర్ విభాగం పోటీల్లో రాంనగర్‌కు చెందిన సెయింట్ పాయిస్ పాఠశాల, కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. వరంగల్ పట్టణంలో జరుగుతున్న ఈ పోటీల్లో పాల్గొన్న వారు మొదటిస్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలు, శిక్షణ ఇచ్చిన రామస్వామి, శ్యామూల్‌లను కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మాణిక్యం, రాష్ట్ర సెక్రటరీ ప్రదీప్ అభినందించారు.

కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



కాచిగూడలో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు దిడ్డి రాంబాబు తదితరులు

కాచిగూడ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో కాచిగూడలో కాంగ్రెస్ పార్టీ నేత, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేసి టపాసులను కాల్చారు. కాచిగూడ డివిజన్ నారాయణగూడ, బర్కత్‌పురతో కాబోయే సీఎం రేవంత్‌రెడ్డికి అనుబంధాన్ని వారు గుర్తు చేశారు.

వైద్య,ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ: రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, 3194 ఐపీఎం బ్రాంచి అధ్యక్షుడు రాసూరి జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా నారాయణగూడ లోని ఐపీఎంలో మంగళవారం ఉద్యోగులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారంతో పాటు 317, 142 జీఓల విషయంలో ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన ప్రజలు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బంగ్లా సుశీల్ కుమార్, పి.సుధాకర్, ఆర్.నరేష్, టి.వెంకటేశ్వర్ రావు, సిహెచ్.క్రిష్ణ మూర్తి, ఎం.డి. జైనుల్లాబుద్దీన్, ఎ.నర్సింహ, డి.మురళీధర్ రావు, పి.లక్ష్మణ్, రవి, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక మాస వైశిష్ట్యం



మాట్లాడుతున్న డాక్టర్ జయరాములు

నల్లకుంట: తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్యసాధన ఫౌండేషన్, పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్తాధ్వర్యంలో మంగళవారం శంకరమఠం ప్రాంగణంలో కార్తీక మాస వైశిష్ట్యం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్వసాహితీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్. జయరాములు మాట్లాడారు. కార్యక్రమంలో కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్‌పర్సన్ డాక్టర్ రాధా కుసుమ ప్రముఖ కవి విమర్శకులు శ్రీరామకృష్ణ చంద్రమౌళి, ప్రవచకర్త డాక్టర్ అనంతలక్ష్మి, మోడల్ స్కూల్స్ డైరెక్టర్ పాలడుగు సరోసీదేవి తదితరులు పాల్గొన్నారు.